

# నస్రీన్! నువ్వెక్కడున్నావు?

మరాఠీ మూలం: శరణ్ కుమార్ లింబాలే
తెనుగు సేత: డా. ఎండ్లూరి సుధాకర్

నేను గుంపులో వున్నా, వొంటరిగా వున్నా, కలల్లో తిరుగుతున్నా ఆమె నాతో గుసగుసలాడుతూనే వుంటుంది. ఆమె దేహంలోని బెదురంతా 'ముల్లా' మొరలాగ మనసు గర్భగృహంలో వ్యాపిస్తూ వుంటుంది. ఆమెలోంచి విరబూసే అందాన్ని నేనెంతో ప్రేమించాను.

నేను నస్రీన్ కళ్లల్లో రంజాన్ చంద్రుణ్ణి చూశాను. ఆమె చూపుల్లో రెపరెపలాడే లెక్కలేనన్ని పచ్చని గుర్తులు చూశాను. తెల్లని గెడ్డంతో మెరిసిపోయే ఖాజీగారి ధీర గంభీర స్వరంలో ఖురాన్ పఠనం మసీదు లోంచి ప్రతిధ్వనించేది. నమాజు కోసం వచ్చిన ప్రజలు నా కంటికి ధర్మాంకురాల్లా కనిపించేవారు. నేను మసీదు గోడల్ని పెదవుల మీద తూకం వేసేవాణ్ణి. చంద్ర రేఖల వెన్నెల చల్లదనాల కింద నేను నస్రీన్‌ను స్మరించుకునేవాణ్ణి. ఆమెకు కూడా తెలియాలి, నేను తనని జ్ఞాపకం చేసుకుంటున్నానని.

***

నస్రీన్‌తో నా పరిచయం నల్లమసీదు దగ్గరయ్యింది. అప్పుడు నగరమంతా మత కల్లోలాలతో భయానకమైన దాడులతో నిండి వుంది. హిందూ ముస్లింల మధ్య ఎన్నో సంవత్సరాలుగా దాగిన శత్రుత్వమంతా పైకి ఎగజిమ్ముతోంది. రోడ్డు మీద నడిచే మనిషిని దగ్గరకు పిలిచి ఆరాలు తీసేవారు-అతడు హిందువో మస్లిమో తెలుసుకోడానికి! హిందువులు ముస్లింలను కొట్టేవాళ్లు. ముస్లింలు హిందువులు దొరికితే ప్రతీకారం తీర్చుకునేవాళ్లు.

దారి పొడుగునా నాలుగు దిక్కులా నిర్మానుష్య మౌనం ఆవహించి వుంది. పోలీసుల పహారా కారణంగా దినం గుండెలు గుబగుబలాడుతున్నాయి. ఆ గొడవలతో జనం అలసిపోయారు.

హఠాత్తుగా ఆపదపాలవుతున్న రోడ్లు. పోలీసు కాల్పుల్లో నిరపరాధులు ప్రాణాలు కోల్లోయినట్లు గాయపడిన శాంతి మనిషిని కోల్పోయిన మానవత్వం. తగలబడుతున్న పాన్ షాపులు నగరంలోని విభిన్న ముఖాల్లాగ...పత్రికల్లోని వార్తల్లాగ యిక్కడ ప్రతి మనిషీ ఒక నేరస్తుడే! కర్ఫ్యూ కారణంగా మూసేసిన పాఠశాలలు. నిర్లిప్తంగా వున్న నిర్మానుష్యపు వీధులు. దొమ్మి చేసిన గుంపులోంచి ఏ పాపమెరుగని అభాగ్యుల ఆర్తనాదాలు. ధర్మాన్ని గొంతు పిసుకుతున్న ధృఢమైన ఉన్మాద హస్తాలు. దొమ్మి గుంపుల అరణ్యంలో చిక్కిన నస్రీన్! భయానకమైన క్షణాల్లో నేను ఆమెను కలుసుకున్నాను. నెత్తుటి బురదలో ఛిద్రమైన గులాబీ పూల వ్యథా కథనాలు. దాడులు ఎంత పగడ్బందీగా జరిగేవంటే, కనీసం తగలబడ్డ మనిషి తాలుకు బూడిద కూడా దొరికేది కాదు.

నేను నస్రీన్ మృత్యు భయంతో ఒణికిపోతున్నాం. ఆమె తన యిల్లు చేరుకోవాలి. ఏ నిముషంలోనైనా దాడి జరిగేలా వుంది. ఒక వైపు చెప్పలేనంత భయం. మరో వైపు మొండి ధైర్యం.

